

- టీఎస్‌సీఎస్ అధ్యక్షులు డా.చంద్రకాంత్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ రత్నావళి కొత్తపల్లి, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్
- హైదరాబాద్ టీఎస్‌సీఎస్ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ప్రపంచ తలసేమియా దినోత్సవం
- తలసేమియా బాధితులతో భారీ ర్యాలీ
- ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ ఐడల్ ఫేమ్ రాగిణి షిండే
- గవర్నర్ జిష్టుదేవ్ వర్మను కలిసిన టీఎస్‌సీఎస్ బాధ్యులు
- మధురమైన గాత్రంతో అలరించిన రాగిణి షిండే, జ్యోతి, తలసేమియా చిన్నారుల నృత్యాలు

# తలసేమియా లేని భారత్ మా లక్ష్యం

## పండుగలా ప్రపంచ తలసేమియా దినోత్సవం






హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

తలసేమియా లేని భారతదేశాన్ని చూడటమే టీఎస్‌సీఎస్ ముందున్న ప్రధాన లక్ష్యమని టీఎస్-సీఎస్ అధ్యక్షులు డా.చంద్రకాంత్ అగర్వాల్ స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరిస్తున్న తలసేమియాను తరిమి కొట్టేందుకు ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించి తలసేమియా లేని భారతదేశం కోసం తమతో కలిసి పోరాటంలో పాల్గొనాలని డా.చంద్రకాంత్ అగర్వాల్,వైస్ ప్రెసిడెంట్ రత్నావళి కొత్తపల్లి, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్ పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని టీఎస్‌సీఎస్ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ తలసేమియా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. అతిథులుగా విచ్చేసిన ప్రముఖ సింగర్, ఇండియన్ ఐడల్ ఫేమ్ రాగిణి షిండే, దూరదర్శన్ సింగర్, డీడీ ఫేమ్ జ్యోతి ఆలపించిన గానామృతం వేడుకల్లో హైలైట్‌గా నిలిచింది. తొలుత ముఖ్యఅతిథులు, టీఎస్-సీఎస్ ప్రెసిడెంట్ డా.చంద్రకాంత్ అగర్వాల్, వైస్ ప్రెసిడెంట్ రత్నావళి కొత్తపల్లి, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, టీఎస్‌సీఎస్ బోర్డ్ సభ్యులు, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం తలసేమియా నియంత్రణ, అవగాహన పై ప్రముఖులైన వైద్య బృందంతో ప్యానెల్ డిస్కషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌సీఎస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు డా.చంద్రకాంత్ అగర్వాల్, శ్రీమతి రత్నావళి కొత్తపల్లి మాట్లాడుతూ...1998లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా కేవలం 20 మందితో ప్రారంభమైన టీఎస్‌సీఎస్ నేడు









4,500పైగా తలసేమియా బాధితులకు సేవలు అందిస్తూ దేశంలోనే కాక, ప్రపంచంలోనే తలసేమియాపై పోరాడుతున్న అతిపెద్ద ఆర్గనైజేషన్‌గా అవతరించిందని డా.చంద్రకాంత్ అగర్వాల్, శ్రీమతి రత్నావళి కొత్తపల్లి,కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్ అన్నారు. ఇప్పటి వరకూ తమ సంస్థ ద్వారా లాభాపేక్ష లేకుండా మానవ సేవకు అంకితమై ప్రజలకు విలువైన సేవలు అందిస్తున్నామని అన్నారు. 168 మందికి పైగా తలసేమియా బాధితులకు బోన్ మ్యారోను సక్సెస్‌గా అందించామన్నారు. 2.35లక్షల యూనిట్లకు పైగా రక్తాన్ని అందజేశామని తెలిపారు. 3,500 రక్త దాన శిబిరాలు నిర్వహించామని తెలిపారు. 950కి పైగా టీటూ స్టార్ ఎమ్మార్తై సేవలు అందించామని తెలిపారు. తలసేమియా నిర్మూలనకు గాను ఇప్పటి వరకూ 43వేలకు పైగా గర్భిణులకు పరిక్షలు నిర్వహించామని తెలిపారు.

**కేర్ అండ్ కంట్రోల్ టీఎస్‌సీఎస్ లక్ష్యం..**

తలసేమియా నిర్మూలనకు గాను టీఎస్‌సీఎస్ చేస్తున్న పవిత్ర పోరాటంలో ప్రధానమైన కేర్ అండ్ కంట్రోల్ అనే రెండు అంశాలు ఉన్నాయని వారు తెలిపారు. తలసేమియా ఉన్నవారిని గుర్తించి వారికి వైద్యం, రక్తదానం చేయడం, ముందు ముందు కొత్త వారికి తలసేమియా రాకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశమని అన్నారు. అందుకోసం తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్‌లో 27 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మేడ్చల్ మల్కాజి గిరిలో 43 ప్రాథమిక ఆర్యోగకేంద్రాలు, యూపీహెచ్‌సీల్లో, హైదరాబాద్‌లోని మరికొన్ని హాస్పిటళ్లలో యాంటినేటల్ మదర్ టెస్టులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తలసేమియా ఉన్న మహిళలను గుర్తించినప్పుడు ఆ క్యారియర్ మహిళ భర్తకు సైతం ప్రీనాటల్ డయాగ్నసిస్ చేస్తున్నామని అన్నారు. తలసేమియా చికిత్స ఎంత ముఖ్యమో అసలు తలసేమియా లేకుండా చేయడం అంతకన్నా ముఖ్యమని వారు అన్నారు. టీఎస్‌సీఎస్ నిరంతరం తలసేమియాపై అలుపెరగని పోరు నడుపుతున్నామని అన్నారు.









ఇటీవల మూడో తేదీన ఖమ్మంలో తలసేమియా అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ నెల 5వ తేదీన ఐపీఎల్ మ్యాచ్‌కు తలసేమియా చిన్నారులను క్రికెట్ మ్యాచ్‌కు తీసుకెళ్లామన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి సొసైటీని ఒక సారి సందర్శించాలని వినతిపత్రం సమర్పించామని అన్నారు. తలసేమియాను పూర్తిగా నిర్మూలించడమే మా లక్ష్యమని వారు తెలిపారు. టీఎస్-సీఎస్ ఆధ్వర్యంలో సొంతంగా 2010లో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. నేనూ తలసేమియా బాధితుడి తల్లినేనని రత్నావళి కొత్తపల్లి భావోద్వేగంతో కెరటం న్యూస్ ప్రతినిధికి తెలిపారు.

**టీఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో భారీ ర్యాలీ...**

ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి టీఎస్‌సీఎస్ ఆధ్వర్యంలో చిన్నారుల నుండి పెద్దల వరకూ ప్లకార్డులు, జెండాలు పట్టుకుని టీఎస్‌సీఎస్ కేంద్ర కార్యాలయం నుండి ప్రారంభించి హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. తలసేమియా చిన్నారులను పెద్దలు అంతా తలసేమియాను నివారిద్దాం.. రక్త దాతలను గౌరవిద్దాం..తలసేమియా లేని భారతదేశమే మన లక్ష్యం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రముఖ సింగర్, ఇండియన్ ఐడల్ ఫేమ్ రాగిణి షిండే ఆలపించిన పాటలు సభను ఉర్రూతలూగించాయి. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాతో పాటు పలు ప్రాంతాల నుండి విచ్చేసిన చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు సభను ఆధ్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన వారిని ఘనంగా సన్మానించారు. తలసేమియా నిర్వహణ, నివారణ మరియు చికిత్సపై ప్రముఖ నిపుణులైన డాక్టర్, టీఎస్‌సీఎస్ ప్రెసిడెంట్ డా. చంద్రకాంత్ అగర్వాల్, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్, వైస్ ప్రెసిడెంట్ రత్నావళి కొత్తపల్లి, జాయింట్ సెక్రటరీ అలీమ్ బేగ్, మనోజ్ రూపాని, టీఎస్‌సీఎస్ జాయింట్ ట్రెజరర్ డా.రాజేశ్వర్, జాయింట్ సెక్రెటరీ కిరణ్ కారంచేడు, కన్సల్టెంట్ హెమటాలజిస్ట్ డాక్టర్ గీతా కొల్లార్, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ అజ్రా ఫాతిమా, సింగర్ ఇండియన్ ఐడల్ ఫేమ్ రాగిణి షిండే, తలసేమియా వారియర్ ఫిజిక్స్ టీచర్ డా. సోనాల్ శివాని తదితరులు పాల్గొన్న ప్యానెల్ చర్చ(డిస్కషన్) ఘనంగా నిర్వహించారు.








